క్లుప్తంగా

వైభవంగా దేవతా విగ్రహాల ప్రతిష్ఠ



ఇబ్రహీంపట్నం(మైలవరం): పశ్చిమ ఇబ్రహీం పట్నంలో వేం చేసి ఉన్న శ్రీజగదాంబ అమ్మవా రు(మోరామ తల్లి), సేవాలాల్ మహరాజ్, పోతురాజుల విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ప్రతిష్ఠా మహోత్సవంలో మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ పాల్గొని పూజలు నిర్వ హించారు. దేవాలయ కమిటీ సభ్యులు సాంప్ర దాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎమ్మెల్యే వసంత తెలిపారు.

ఇబ్రహీంపట్నం ఎస్ఐగా ధర్మరాజు



ఇబ్రహీంపట్నం(మైలవరం): ఇబ్రహీంపట్నం ఎస్ఐ(పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్)గా ఆర్.ధ ర్మరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జి.కొండూరు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సీఐ శ్రీని వాస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

తమ్మిలేరు కాజ్‌వేపై పడిన గండికి మరమ్మతులు



చాట్రాయి: మిచాంగ్ తుఫాన్‌తో మండలం లోని చిన్నంపేట తమ్మిలేరు వంతెన కాజ్‌వే అప్రోచ్ రోడ్డుకి బుధవారం గండిపడింది. దీం తో చింతలపూడి మండలం శివాపురం–చిన్నం పేట గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపో యాయి. గండిని పరిశీలించిన నూజివీడు ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు త్వరితగతిన గండికి మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గురువారం పం చాయతీరాజ్ ఏఈ కృష్ణ పర్యవేక్షణలో గండికి గ్రావెల్ తరలించి మరమ్మతులు చేపట్టారు. దీంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలు కొన సాగాయి.

పొలంలోకి దూసుకెళ్లిన లారీ



నూజివీడు: ఆటోను లారీ ఢీకొని అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని గొల్లపల్లికి చెందిన నందేటి రాంబాబు మద్యం సేవించి సిమెంట్ లోడు లారీని తోలుకుంటూ నూజి వీడు నుంచి హనుమాన్ జంక్షన్ వెళ్తుండగా మీర్జాపురం హైస్కూల్ సమీపంలో ఉదయం 10 గంటల సమయంలో ఆటోను ఢీ కొట్టి అదుపు తప్పి పొలంలోకి దూసుకెళ్లింది. ఆటో పూర్తిగా దెబ్బతిన్నప్పటికీ ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ఆటో డ్రైవర్ కూడా సురక్షితంగా బయటపడ్డాడు. రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి జరిమానా

నూజివీడు: డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టు బడిన వ్యక్తికి పట్టణంలోని ఒకటో అదనపు సివిల్ జడ్జి కోర్టు గురువారం రూ.11 వేల జరి మానా విధించినట్లు రూరల్ ఎస్ఐ తలారి రామకృష్ణ తెలిపారు. రెండు రోజుల క్రితం మండలంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి పలువురిపై కేసులు నమోదు చేశారు. వారిలో ఒకరిని కోర్టులో హాజరుపరచగా ఒకటో అద నపు జూనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు అతనికి జరిమానా విధించారు.

యుద్ధప్రాతిపదికన పంటల రక్షణ చర్యలు

- గ్రామాల్లో విస్తృతంగా పర్యటిస్తున్న అధికారులు
- వేగంగా పంట నష్టం వివరాల సేకరణ



జి.కొండూరులో పొలాలు పరిశీలిస్తున్న డాక్టర్ సుధారాణి, ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ, సర్పంచ్‌లు

జి.కొండూరు(మైలవరం): తుఫాన్ ప్రభావంతో దెబ్బ తిన్న పంట పొలాల్లో నేలకొరిగిన వరిపై ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయడం ద్వారా మొలకెత్తకుం డా అరికట్టవచ్చని ఉయ్యూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం(కీటక శాస్త్ర విభాగం) శాస్త్రవేత్త డాక్టర్ సుధా రాణి తెలిపారు. జి.కొండూరు మండలంలో తుఫాన్‌తో పంట నష్టాన్ని అంచనా వేయడానికి స్థానిక వ్యవసాయ శాఖ సిబ్బందితో డాక్టర్ సుధారాణి మం డలంలోని వెలగలేరు, కవులూరు, జి. కొండూరు, చెరువు మాధవరం, గంగినేనిపాలెం గ్రామాల్లోని పం ట పొలాలను గురువారం సందర్శించారు. పలువురు రైతులతో మాట్లాడి పంట పొలాల్లో తీసుకోవాల్సిన తక్షణ చర్యలు వివరించారు. మిర్చిలో ఇనుప ధాతు లోపాన్ని సవరించేందుకు వెంటనే అన్నభేది నిమ్మ ఉప్పులను కలిపి చల్లాలని తెలిపారు. కార్యక్రమంలో వెలగలేరు సొసైటీ ప్రెసిడెంట్ దశరథ రామయ్య, సర్పంచ్‌లు పగడాల వెంకటేశ్వరరావు, పిల్లి రామా రావు, మండల ప్రజా పరిషత్ చైర్‌పర్సన్ వేములకొం డ లక్ష్మీ తిరుపతమ్మ, ఏడీ శ్రీనివాసరావు, ఎంఏవో రామ్‌కుమార్, వీఏఏ, వీహెచ్‌లు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలన

కె.తాడేపల్లి(విజయవాడరూరల్): కొత్తూరు, తాడేపల్లి, జక్కంపూడి గ్రామాల్లో ముంపునకు గురైన పంట పొలాలను గురువారం విజయవాడ వ్యవసాయ శాఖ ఏడీ బి.వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి బి.రంగనాథ్‌బాబు, ఉద్యాన శాఖ ఏడీ బాలాజీకు మార్ పరిశీలించారు. వరి పంట పొలాలతో పాటు మిర్చి, కూరగాయల పొలాలు ముంపులో ఉండటాన్ని రైతులతో పాటు అధికారులు పరిశీలించారు. బుడమే రులో నీరు తగ్గితే తప్ప పొలాల్లో నీరు బయటకు వెళ్లే అవకాశం లేదని రైతులు చెప్పారు. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు. ఈ మూడు గ్రామాల్లో 400 హెక్టార్లలో వరి పంట పొలాలు, ఉద్యాన పంటలు సాగు చేసినట్లు అధికారులు తెలి పారు. పొలంలో నిలిచిన నీటిని సాధ్యమైనంత త్వరగా బయటకు పంపాలని ఉద్యానశాఖ అధికారి బాలాజీ కుమార్ తెలిపారు. పీడీ సుభానీ, సహాయకు లతో కలిసి పర్యటించారు. రైతులకు పలు సూచనలు చేశారు. మామిడి తోటలు పరిశీలించిన వారిలో సర్పం చ్ ఉయ్యూరు గోపాలరావు పాల్గొన్నారు.



కె.తాడేపల్లి లో మిరప పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారులు

రెడ్డిగూడెంలో పరిశీలన

రెడ్డిగూడెం: తుఫాన్ వల్ల దెబ్బతిన్న పంటలను వ్యవ సాయ సహాయ సంచాలకులు కె.శశికళ, మండల వ్యవసాయ అధికారి ఆర్ సురేష్‌లు గురువారం పరిశీ లించారు. పంటల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలను వారు వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాటిబండ్ల శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ బలగాని తిరుపతిరావు, సర్పంచ్ మాతంగి వెంకటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు దివ్య, రాజు పాల్గొన్నారు.

తక్షణ చర్యలు తప్పనిసరి

విస్సన్నపేట: తుఫాన్‌తో దెబ్బతిన్న వరి, పత్తి, మినుము పంట పొలాలను ఏడీ శశికళ, ఏవో రాజ్యల క్ష్మిలు గురువారం పరిశీలించారు. మండలంలో తెల్ల దేవరపల్లి, పుట్రేల గ్రామాల్లో పంటలను పరిశీలించి తక్షణం తీసుకోవాల్సిన చర్యలను రైతులకు వివరిం చారు. వీఏఏలు, వీహెచ్ఏలు, రైతులు పాల్గొన్నారు. పలు గ్రామాల్లో ఉద్యాన అధికారి బి.నరేంద్రకుమార్ క్షేత్రస్థాయి పరిశీలన చేసి తుఫాన్ వలన దెబ్బతిన్న మిర్చి, ఇతర పంటలను పరిశీలించటంతో పాటు తక్షణ చర్యలను రైతులకు వివరించారు.



తడిచిన వరి కంకులను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

చాట్రాయి: తుఫాన్‌తో దెబ్బతిన్న ఉద్యాన పంటలకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖాధికారిణి హేమ తెలిపారు. మండలంలోని నర సింహారావుపాలెం, సి.గుడిపాడు గ్రామాల్లో మిరప సాగుని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 19:19:19 లేదా 13.4.45 పిచికారీ చేయాలన్నారు. మామిడి పూతకు కుళ్లు, పక్షి కన్ను తెగులు రాకుండా 2 గ్రాముల సాఫ్‌ని లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని ఆమె సూచించారు.



వరి పొలాలను పరిశీలిస్తున్న ఏడీ శశికళ, ఏవో రాజ్యలక్ష్మి



నరసింహారావుపాలెంలో మిరప సాగును పరిశీలిస్తున్న ఉద్యాన శాఖాధికారి హేమ

పారదర్శకంగా సర్వే చేయాలి

చాట్రాయి: తుఫాన్‌తో జరిగిన పంటల నష్టాన్ని పారద ర్శకంగా సర్వే చేయాలని మండల ప్రత్యేక అధికారి పి.వెంకటరత్నం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంట నష్టం సర్వేపై గురువారం అధి కారులకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పంటల నష్టాన్ని పరిశీలించి తగిన అంచనాలను ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.దుర్గాప్రసాద్, వ్యవ సాయ అధికారి బి.శివశంకర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఏపీవో లక్ష్మి పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలని వినతి

నూజివీడు: తుఫాన్‌తో నష్టపోయిన రైతులను త్వరిత గతిన ఆదుకోవాలని సీపీఐ, రైతు సంఘం నాయకులు గురువారం నూజివీడు సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర న్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బత్తుల వెంకటేశ్వరరావు, రైతు సంఘం కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు, ఏఐటీయూసీ నియోజ కవర్గ ప్రధాన కార్యదర్శి పుల్లారావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన జగన్‌కే సాధ్యం

ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు



నూజివీడు పట్టణంలో బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు

నూజివీడు: రాష్ట్రంలోని ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. పట్టణం లోని ఎంప్లాయీస్ కాలనీ, బొందిలీపేట (5వ వార్డు)లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని ఆయా కుటుంబాల వారికి వివరించారు. అలాగే అర్హత ఉండి సంక్షేమ పథ కాలు అందకపోతే ఎక్కడ లోపం జరిగిందో తెలుసుకొని సరిచేయాలని అధికారులను ఆదే శించారు. పలువురు మహిళలు తమకు అన్ని పథకాలు అందుతున్నాయని ఎమెల్యే ప్రతాప్ వద్ద సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన 100 శాతం హామీలను సీఎం జగన్ నెరవేర్చార న్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథ కాలను ప్రతి గడపకు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరలా గెలిపించుకోవాల న్నారు. చంద్రబాబును నమ్ముకుంటే అధోగతే నని, ఇప్పుడు అందుతున్న పథకాలేవీ ఉం డవని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్లు పగడాల సత్యన్నారాయణ, కొమ్ము వెం కటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు శీలం రాము, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ అబ్దుల్ రషీద్, మాజీ కౌన్సిలర్ కంచర్ల లవకు మార్, మున్సిపల్ డీఈ దాస్యం లక్ష్మీనారా యణ, నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

తిరువూరు: అర్హులందరూ ఓటు హక్కు నమోదు చేసుకునేలా రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కృషి చేయాలని ఆర్డీవో మాధవి కోరారు. ఓటర్ల జాబితా సవరణపై తిరువూరు రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో గురువారం ఆర్డీవో మాధవి రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించారు. కొత్త ఓటర్ల చేర్పిం పు, తొలగింపు, సవరణలు తదితర అంశాలపై వచ్చిన అర్జీల పరిశీలన, తుది ఓటర్ల జాబితా ప్రచురణ, ఎన్నికలకు వినియోగించే ఈవీఎంల పరిశీలనపై సమావేశంలో చర్చించారు. త్వరలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ ముగియనున్నం దున 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా అన్ని పార్టీలు సహకరించాలని కోరారు. అన్ని మండ లాల తహసీల్దార్లు, వైఎస్సార్ సీపీ, టీడీపీ, సీపీఎం, సీపీఐ, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ నాయ కులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమైన ఆర్డీవో మాధవి

పేదరిక నిర్మూలనకు పథకాల తోడ్పాటు

తునికిపాడు(గంపలగూడెం): రాష్ట్రంలో వైఎ స్సార్ సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న నవర త్నాల పథకాలు పేదరిక నిర్మూలనకు తోడ్ప డ్డాయని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు చావా వెంకటేశ్వరరావు తెలిపారు. గంపల గూడెం మండలం తునికిపాడులో గురువారం రాత్రి పల్లెకు పోదాం, వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాలను నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వివరాల డిస్ ప్లే బోర్డును సచివాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు కే శామ్యూల్, ఎంపీటీసీ సభ్యురాలు వి.విజయమ్మ ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో పార్టీ జెండాను చావా వెంక టేశ్వరరావు ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ సభ్యులు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, చెరుకు నరసారెడ్డి, ఆలపాటి ఉమా, తునికి పాడు, రాజవరం సొసైటీల అధ్యక్షులు వి.చిన్న పిచ్చయ్య, సీహెచ్ శేషగిరిరావు, ఆర్ రామా రావు తదితరులు పాల్గొన్నారు.



తునికిపాడులో డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు

లోపూడిలో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ముసునూరు: జగనన్న సారథ్యంలో రాష్ట్రం లోని పల్లెలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీపీ కొండా దుర్గాభవాని, జెడ్పీటీసీ డాక్టర్ వరికూటి ప్రతాప్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనన్నే ఎందుకు కావాలంటే.. కార్యక్రమం లో భాగంగా గురువారం లోపూడి గ్రామ సచి వాలయం వద్ద ఎంపీడీవో జి.రాణి అధ్యక్షతన పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. డిజిటల్ బోర్డును వైస్ ఎంపీపీ రాజానాయక్ స్థానిక నేతలతో కలిసి ప్రారంభించారు. సర్పం చ్ పేరంకృష్ణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ ఎం.బాబూరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బి.నరసింహారావు, మాజీ ఎంపీ టీసీలు గోపాలరావు, వెంకటాచలం, నాయ కులు తిరుపతయ్య, అనంతయ్య, వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి స్రవంతి, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఏపీవో రోజ్‌లీల, వీఆర్వో నవీన్ పాల్గొన్నారు.

ఖోఖోలో ఎల్‌బీఆర్‌సీఈ విద్యార్థుల ప్రతిభ

మైలవరం: జేఎన్‌టీయూకే ఇంటర్ కాలేజియేట్ ఖో – ఖో టోర్నమెంట్‌లో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల(ఎల్‌బీఆర్‌సీఈ) విద్యార్థులు ప్రతిభ కనబర్చి తృతీయ స్థానంలో నిలిచినట్లు కళాశాల ప్రెసిడెంట్ జీ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కళా శాలలో గురువారం ఆయన మాట్లాడుతూ.. జేఎన్ టీయూకే ఇంటర్ కాలేజియేట్ ఖో – ఖో మెన్ అండ్ ఉమన్ టోర్నమెంట్ కమ్ యూనివర్సిటీ టీమ్ సెల క్షన్స్ ట్రయల్ ఈ నెల 3, 4 తేదీల్లో నరసరావుపేట ఇంజినీరింగ్ కాలేజీలో జరిగాయన్నారు. ఈ టోర్నమెంట్‌లో జేఎన్‌టీయూకే పరిధిలోని మొత్తం 28 కాలేజీలు పాల్గొన్నాయని అందులో ఎల్ బీఆర్‌సీఈ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలవడం పై హర్షం వ్యక్తం చేశారు. టీమ్‌లోని వెంకన్న, హనుమనాయక్‌లు సౌత్ జోన్ పోటీలకు ఎంపి కయ్యారని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను, వారికి శిక్షణనిచ్చిన ఫిజికల్ ఎడ్యుకేషన్ విభా గాధిపతి డాక్టర్ రాజ్‌కుమార్, అసిస్టెంట్ పీడీలు ఎస్ దుర్గారెడ్డి, బేబీరాణిలను శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు అభినందిం చారు.



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కొర్లమండ (విస్సన్నపేట): ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎస్.వెంకటరమణ తెలిపారు. మండలంలోని కొర్ల మండ సచివాలయం వద్ద వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం గురువారం నిర్వహించారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేస్తున్న సంక్షేమ పథకా లను వివరించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరం విజయకుమారి, మాజీ సర్పంచ్ లక్ష్మణ రావు, బీజేపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉజ్వల గ్యాస్ కనెక్షన్ అందజేత

రాజవరం(గంపలగూడెం): మండల పరిధిలోని రాజవరంలో గురువారం వీక్షిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పం చాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్ర మంలో ఉజ్వల పథకం కింద ఉచితంగా మం జూరైన గ్యాస్ కనెక్షన్ రాజవరం సర్పంచ్ చెన్ను పాటి నరసింహారావు లబ్ధిదారులకు అందజేశారు. సొసైటీ అధ్యక్షుడు చెన్నుపాటి శేషగిరిరావు, మం డల ప్రత్యేక అధికారి నాగరాజు, విక్షిత్ భారత్ సం కల్పయాత్ర ఇన్‌చార్జి నోడల్ ఆఫీసర్ జి.శ్రీనివా సరెడ్డి, ఊటుకూరు పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్, హౌసింగ్ ఏఈ కిషోర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిషోర్, వెలుగు ఏపీఎం రాంబాబు, పంచాయతీ కార్యదర్శి చంద్రిక, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.



రాజవరంలో గ్యాస్ కనెక్షన్ అందజేస్తున్న సర్పంచ్ నరసింహారావు, అధికారులు

ప్లాస్టిక్ ప్రాసెసింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ

కంచికచర్ల : భారత ప్రభుత్వం ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ నిరుద్యోగ యువతీయువ కులకు ప్లాస్టిక్ ప్రాసెసింగ్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వటంతోపాటు ఉపాధి అవ కాశాలు కల్పిస్తున్నట్లు సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరిం గ్ అండ్ టెక్నాలజీ(సీపెట్) జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ శేఖర్ తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరాఉ. స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ జాతీయ వెనుకబడిన తరగతుల ఆర్థికాభివృద్ధి సంస్థ సౌజన్యంతో 10వతరగతి ఉత్తీర్ణత కలిగి 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపుగల నిరుద్యోగ యువతకు పాలిమర్స్ టెక్నాలజీలో మెషిన్ ఆపరేటింగ్, ప్లాస్టిక్ ప్రాసెసింగ్ కోర్సుల్లో మూడు నెలలపాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. శిక్షణ పూర్తయ్యాక సర్టిఫికెట్‌తో పాటు అనంతపురం, బెంగుళూరు, మైసూర్, చెన్నై ప్రాంతాల్లో ప్రముఖ ప్లాస్టిక్ వాటి అనుబంధ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు కలి ్పస్తున్నట్లు వివరించారు. శిక్షణాకాలంలో ఉచిత భోజన వసతి, సదుపా యాలు, ట్రైనింగ్ కిట్, యూనిఫాం, సేఫ్టీషూస్ అందజేస్తామని చెప్పారు. అభ్యర్థులు తమ విద్యార్హత, కుల, ఆదాయ ధృవపత్రాలు, ఆధార్, రేషన్‌కార్డు, నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలతో సీపెట్ ప్రతినిధి సాకిరి రామకృష్ణను సం ప్రదించాలన్నారు. పూర్తి సమాచారం కోసం 93985 35697ను సంప్రదిం చాలని ఆయన సూచించారు.

దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

నందిగామ: పట్టణ పరిధిలో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం తెలిపారు. పట్టణంలోని ఒకటోవార్డు పరిధిలో జరుగుతున్న దోమల నివారణ చర్యలను గురు వారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచ నలు చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని 20 వార్డుల పరిధిలో దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుం టున్నామన్నారు. ముఖ్యంగా కల్వర్టు ఫాగింగ్, ఎబేట్ పిచికారి చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమల కాటుతో విష జ్వరాలు వచ్చే అవకాశముందని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్స్ వైస్ చైర్మన్ పాకాలపాటి కృష్ణ, సచి వాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఆనందసాయి ఆలయంలో విశేష పూజలు

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలోని ఆనందసాయి ఆలయంలో షిర్డీ సాయిబా బాకు గురువారం విశేష పూజలు చేశారు. ఈ సందర్భంగా నక్షత్రహారతి, స్వామివారి పల్లకి సేవ నిర్వహించారు. ఆలయ అర్చకులు సతీష్‌శర్మ ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నేడు గంపలగూడెంలో ప్రజావేదిక

గంపలగూడెం: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సోషల్ ఆడిట్‌లో భాగంగా గంపలగూడెం మండలం పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ప్రజా వేదిక నిర్వహిస్తున్నట్లు ఏపీవో వేల్పుల వెంకటేశ్వరరావు తెలిపారు. 2022–2023 ఆర్థిక సంవత్సరంలో మండలంలో నిర్వహించిన పను లకు చేసిన ఖర్చులను ముందుగా గ్రామాల్లో ఆడిట్ బృందం సామా జిక తనిఖీ చేసి ఆయా గ్రామాల్లో గ్రామసభలు జరిపి ఆమోదం తెలుపుతారు. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో నాలుగు డిపా ర్టుమెంట్ల ద్వారా 2,225 పనులకు గాను రూ.18 కోట్లు ఖర్చు చేసినట్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మం డల స్థాయిలో ప్రజా వేదిక నిర్వహిం చి గ్రామస్థాయిలో ఆడిట్ సిబ్బంది తయారు చేసిన నివేదికలను ఉన్న తాధికారులు ప్రజావేదికలో సమీక్ష జరుపుతారన్నారు. ఆరోపణలు, ఫిర్యాదులు, సమస్యలపై ప్రజావేది కలో ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు.